కోరుట్ల: పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

మారుతీనగర్: పుట్టలో పాలు పోస్తున్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సతీమణి సరోజన

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

కోరుట్ల/కోరుట్ల రూరల్/మల్లాపూర్/సారంగాపూర్/గొల్లపల్లి/ ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9: జిల్లా ప్రజలు శుక్రవారం నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఆలయ ప్రాంగణాల్లో వెలిసిన పుట్టల్లో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కాగా, భక్తులు ఇబ్బందులు పడకుండా ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మెట్‌పల్లి పట్టణంలోని ఖాదీ ఆవరణలో గల పుట్టలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి సరోజన పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

- స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు
- పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన

మల్లాపూర్/సారంగాపూర్/ జగిత్యాల రూరల్/ మేడిపల్లి/ కోరుట్ల/కోరుట్ల రూరల్/ కథలాపూర్/ మల్యాల/ కొడిమ్యాల, ఆగస్టు 9: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. పట్టణాలతో పాటు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కాగా, మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు సిరిపూర్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, ఎంపీవో జగదీశ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సారంగాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బీర్‌పూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో బీర్‌పూర్ మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, ఎంపీడీవో లచ్చాలు, ఎంపీవోలు రామకృష్ణరాజు, శశికుమార్, తహసీల్దార్లు రమేశ్, శ్రీనివాస్, విద్యాధికారి భీమయ్య, కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు, డీటీలు లాస్య, శ్రీనివాస్, పంచాయతీల

జగిత్యాల రూరల్: ధరూర్‌లో కంపోస్ట్ షెడ్డును పరిశీలిస్తున్న డీఆర్డీవో రఘువరన్

ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, అధ్యాపకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం ధరూర్‌లో డీఆర్డీవో రఘువరన్, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీవో సలీం, టీపీ దయాకర్, కార్యదర్శి పాల్గొన్నారు. మేడిపల్లి మండలం దమ్మన్నపేటలో కార్యదర్శి రమ్య, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీబాయి, అలియాస్, రాజేశ్వరి, ఏఎన్‌ఎం శ్రీలత, ఆశ కార్యకర్త లక్ష్మి, వీవో అధ్యక్షురాలు సునీత పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కోరుట్ల రూరల్ మండలం పైడిమడుగులోని వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు మొక్కలు నాటారు. కథలాపూర్ మండలం చింతకుంట, దుంపేట గ్రామాల్లో ఎంపీడీవో శంకర్, ఎంపీవో రాజశేఖర్, ఏపీవో రాజేందర్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. మల్యాల మండలం ముత్యంపేటలోని గంగమ్మ ఆలయం వద్ద డీఆర్డీవో రఘువరన్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఎంపీవో ప్రవీణ్, ఏపీవో శ్రీనివాస్, కార్యదర్శి మనోజ్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. మల్యాల మండలం ఓబులాపూర్‌లో గ్రామ ప్రత్యేకాధికారి, నాయబ్ తహసీల్దార్ నీత మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, మనోహర్, వనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాల మండలం హిమ్మత్‌రావుపేట గ్రామంలో డీఆర్డీవో అదనపు పీడీ మదన్‌మోహన్, ఎంపీడీవో స్వరూప, ఏపీవో సతీశ్, ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు, కొడిమ్యాలలో అటవీ శాఖ రేంజర్ మొయినొద్దీన్, డిప్యూటీ రేంజర్ ముషిర్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతి తదితరులు మొక్కలు నాటారు. శ్రీరాములపల్లిలో తహసీల్దార్ రాజమణి, ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

రాయికల్: పట్టణంలో కుమ్రం భీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకులు

సారంగాపూర్: మంగెళ గ్రామంలో కుమ్రం భీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకులు, విద్యార్థులు

సారంగాపూర్/రాయికల్/కథలాపూర్, ఆగస్టు 9: జిల్లాలోని పలు గ్రామాల్లో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాగా, బీర్‌పూర్ మండలం చిత్రవేణి గూడెంలో కుమ్రం భీం చిత్రపటానికి, మంగెళలో కుమ్రం భీం విగ్రహానికి ఆదివాసీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ జెండా ఎగురవేశారు. అలాగే, చిన్న కొల్వాయి గ్రామంలో కుమ్రం భీం చిత్రపటానికి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి, మండల ప్రత్యేకాధికారి చిత్ర పటేల్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్ రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో లచ్చాలు, డీటీ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు చిక్రం మారుతి, రాష్ట్ర నాయకుడు చిక్రం భీమ్‌రావ్, మాజీ సర్పంచులు చుంచు శారద, చిక్రం సుగుణ, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆదివాసీలు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలో ఆదివాసీ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నాయకులు, అధికారులు కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, తహసీల్దార్ మహ్మద్ అబ్దుల్ ఖయ్యూం, ఆదివాసుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు కురిసెంగ వేణు, కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్, బన్న సంజీవ్, కురిసెంగ రాజు, ఆత్రం రవీందర్, ప్రసన్నకుమార్, ప్రసాద్, మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ, వీహెచ్‌పీ నాయకుడు కాయితి గంగాధర్, ధర్మజాగరణ సమితి నాయకులు తిరుకోవెల సురేందర్, మోహన్ జీ, తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో కుమ్రం భీం చిత్రపటానికి ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్, మంగి శేషాద్రి, అచ్యుత్, సాయి, చొక్కయ్య, సాయి, రాము, జగన్ తదితరులు పాల్గొన్నారు.

బీమా చేయించుకోవాలి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9: గీత కార్మికులు వ్యక్తిగత ప్రమాదబీమా చేయించుకోవాలని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరి పరశురాంగౌడ్ పేర్కొన్నారు. డబ్బ గ్రామంలో శుక్రవారం గీత కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చర్లపెల్లి రాజేశ్వర్‌గౌడ్, మండలాధ్యక్షుడు నేరేళ్ల సుభాష్‌గౌడ్, మెట్‌పల్లి అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు ఎల్క అశోక్‌గౌడ్, నీరుల సత్యంగౌడ్, రాజన్నగౌడ్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల కేంద్రం ప్రారంభం

రైతు ఉత్పత్తిదారుల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల రూరల్, ఆగస్టు 9: రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుతో అన్నదాతలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని గుల్లపేటలో ఏర్పాటు చేసిన నీలకుంట రైతు ఉత్పత్తిదారుల కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతన సాంకేతికతతో రైతులు అధిక దిగుబడి పొందుతున్నారని పేర్కొన్నారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏడీఆర్ శ్రీనివాస్, నాబార్డ్ డీడీఎం దిలీప్‌చంద్ర, సైంటిస్ట్ రజినీదేవి, గోన్య నాయక్, ఏవో తిరుపతి నాయక్, సొసైటీ చైర్మన్ దమ్మ గంగారెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్, నాయకులు పాలెపు రాజేంద్రప్రసాద్, నారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, తిరుపతి, సురేందర్ రెడ్డి, గంగాధర్, నరేశ్, రాజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available,
ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

RENT / LEASE
★అల్లునూర్‌లో పరమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ యొక్క కాంపౌండ్ గోడను ఆనుకొని 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331218

RENT / LEASE
★అల్లునూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్‌కు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును.
Ph: 9390978999 / 7702388808.
NT-331219

TO-LET
★కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల త్రోవకు బొమ్మనకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురుగాగల బిల్డింగ్‌లో క్రింద షట్టర్ మరియు పైన 2BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును.
Ph: 9390978999 / 7702388808.
NT-331217

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం

- ఎంఅండ్‌ఆర్ ఓవర్సీస్ కన్సల్టెన్సీపై చీటింగ్ కేసు

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 9: విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షలు వసూలు చేసి నకిలీ వీసా అంటగట్టిన ఎంఅండ్‌ఆర్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టెన్సీపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్‌కు చెందిన పల్లికొండ మహేశ్ జగిత్యాల పట్టణంలోని మహాలక్ష్మీనగర్‌లో ఎంఅండ్‌ఆర్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నాడు. విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇప్పిస్తానంటూ ప్రకటన ఇవ్వడంతో పెగడపల్లి మండలం శాలపెల్లికి చెందిన పొన్నం సాయిలు సంప్రదించాడు. ఇజ్రాయెల్ పంపిస్తానని, రూ.5.50 లక్షల ఖర్చు అవుతుందని మహేశ్ చెప్పడంతో సాయిలు నమ్మాడు. గతేడాది అడ్వాన్స్‌గా రూ.3.20 లక్షలు చెల్లించాడు. ఆ తర్వాత మెడికల్, ట్రైనింగ్ పేరిట మరో రూ. 80వేలు వసూలు చేశారు. నాలుగు నెలల తర్వాత సాయిలు వీసా గురించి మహేశ్‌ను అడుగగా, ఇజ్రాయెల్‌లో యుద్ధం జరుగుతున్నదని, వీసా రాదని, ఫ్రాన్స్‌కు వెళ్లేందుకు వీసా అరెంజ్ చేస్తానని చెప్పి సాయిలు వద్ద నుంచి మరో రూ.1.20 లక్షలు తీసుకున్నాడు. శరణార్థి వీసాతో సాయిలును ఫ్రాన్స్‌కు పంపించాడు. శరణార్థి వీసాతో ఫ్రాన్స్‌లో సాయిలుకు ఉద్యోగం ఇచ్చేందుకు అక్కడి ప్రభుత్వం ఒప్పుకోకపోవడంతో వీసా ఇచ్చిన మహేశ్‌ను అడుగగా, తనకేమీ సంబంధంలేదని బుకాయించాడు. సాయిలుతో పాటు మరి కొంత మంది వద్ద నుంచి సైతం ఇలాగే డబ్బులు తీసుకొని మోసగించాడని, సాయిలు ఫిర్యాదు మేరకు మహేశ్‌పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల రూరల్/కథలాపూర్/కొడిమ్యాల/మల్యాల/కోరుట్ల, ఆగస్టు 9: జగిత్యాల రూరల్ మండలం పొలాస, గుట్టపేట, పొలాస వ్యవసాయ కళాశాల, అనంతారం గ్రామాలకు శనివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం, తిమ్మాపూర్ గ్రామాలకు మధ్యాహ్నం 3.30 నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారి సురేందర్ పేర్కొన్నారు. కథలాపూర్ మండలం అంబారిపేట, కథలాపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఏఈలు జమీన్‌పాషా, భూమేశ్వర్ తెలిపారు. కొడిమ్యాల మండలం కొడిమ్యాల, రామకిష్టాపూర్, కొండాపూర్, చింతలపల్లి గ్రామాలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏఈ రఘునాథ్ తెలిపారు. మల్యాల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు, మద్దుట్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈలు శ్రీనివాస్, దయానంద్ పేర్కొన్నారు. కోరుట్ల పట్టణ శివారులోని పెద్ద గుండు, కల్లూరు రోడ్డు సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ వన్, టూ ఏఈలు సత్యనారాయణ, శ్యామ్ తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

జగిత్యాల రూరల్, ఆగస్టు 9: మండలంలోని పొలాస గ్రామానికి చెందిన వెంకటేశ్‌కు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ. 23 వేల ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారుకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ చెక్కు అందజేశారు.

పొంచి ఉన్న ప్రమాదం

సైడ్‌వాల్ దిమ్మెలు లేకపోవడంతో ప్రమాదకరంగా ఉన్న వంతెన

జగిత్యాల రూరల్, ఆగస్టు 9: జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో ఒర్రెపై నిర్మించిన వంతెనకు ఒక వైపు సైడ్‌వాల్ దిమ్మెలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఎలాంటి సూచిక బోర్డు లేకపోవడంతో రాత్రిపూట వాహనదారులు ఒర్రెలో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి దిమ్మెలు నిర్మించాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

- వైద్యుడి నిర్లక్ష్యంతోనేనని దవాఖాన ఎదుట బంధువుల ధర్నా

ప్రైవేట్ దవాఖాన ఎదుట ధర్నా చేస్తున్న బంధువులు

జగిత్యాల, ఆగస్టు 9: జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి శుక్రవారం మృతి చెందగా, వైద్యుడి నిర్లక్ష్యంతోనేనని దవాఖాన ఎదుట బంధువులు ధర్నా చేశారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామానికి చెందిన సర్ద లక్ష్మణ్(49) గత నెల 18న జరిగిన రోడ్డు ప్రమాదంలో మోకాలికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా, బంధువులు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించగా వైద్యుడు శస్త్ర చికిత్స చేశారు. అనంతరం గత నెల 26న మెరుగైన వైద్యం కోసం లక్ష్మణ్‌ను హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ కాలికి అయిన గాయం వల్ల పాయిజన్ కావడంతో కాలును తీసేశారు. తర్వాత చికిత్స పొందినా పరిస్థితి విషమించడంతో ఈ నెల 8న రాత్రి మృతి చెందాడు. దీంతో బంధువులు మృతదేహాన్ని తీసుకుని జగిత్యాలకు వచ్చారు. ఇక్కడి వైద్యుడి నిర్లక్ష్యంతోనే చనిపోయాడని ప్రైవేటు దవాఖాన ఎదుట ధర్నా చేయగా, టౌన్ పోలీసులు వచ్చి సముదాయించారు.

వన మహోత్సవం

వన మహోత్సవంలో పాల్గొన్న బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు

జగిత్యాల టౌన్, ఆగస్టు 9: పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని పరిశోధనా స్థానం సమ సంచాలకుడు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరిశోధనా స్థానం ఆవరణలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏడీఆర్ డాక్టర్ శ్రీనివాస్, శాస్త్రవేత్తలు, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ కళాశాల ఆవరణలో అసోసియేట్ డీన్ భారతి నారాయణ్‌భట్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్లు, విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు జాన్సీరాణి, సైదా నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

జగిత్యాల రూరల్, ఆగస్టు 9: నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అంతర్గాంలోని డబుల్ బెడ్రూం ఇండ్ల ఆవరణలో ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామంలో తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు పల్లె దవాఖాన ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒకేసారి రూ. 31 వేల కోట్ల పంట రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మాతాశిశు సంక్షేమాధికారి డాక్టర్ నరేశ్, ఎంపీడీవో రమాదేవి, ప్రధానోపాధ్యాయుడు మహిపాల్ రెడ్డి, ఎంపీవో రవిబాబు, నాయకులు నక్కల రాద-రవీందర్ రెడ్డి, బోనగిరి నారాయణ, శ్రీనివాస్, రాజిరెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లేశం, నారాయణ రెడ్డి, ఏఈ రాజ మల్లయ్య, ఏడీఈ జవహర్‌లాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డీఈవోగా జనార్దన్‌రావు

జగిత్యాల టౌన్, ఆగస్టు 9: జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారిగా జనార్దన్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన జిల్లా విద్యాధికారి సెలవుపై వెళ్లగా, కరీంనగర్ డీఈవోగా పనిచేస్తున్న జనార్దన్‌రావుకు జగిత్యాల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ మండల విద్యాధికారి వాసం భీమయ్య, జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేశ్ ఉన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

కోరుట్ల/రాయికల్/కథలాపూర్/మల్యాల/కొడిమ్యాల, ఆగస్టు 9: కోరుట్ల, రాయికల్ పట్టణాలతో పాటు కథలాపూర్, మల్యాల, కొడిమ్యాల మండల కేంద్రాల్లో శుక్రవారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

మేడిపల్లి, ఆగస్టు 9: జగిత్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న మహిళకు 'ఏ' పాజిటివ్ రక్తం ప్లాస్మా అవసరమని కుటుంబసభ్యులు సోషల్ మీడియాలో దాతలను వేడుకున్నారు. స్పందించిన బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ బక్కూరి నరేశ్ శుక్రవారం దవాఖానకు వెళ్లి రక్తం ప్లాస్మా దానం చేశాడు.

కొనసాగుతున్న జర్నలిస్టుల దీక్ష

జగిత్యాల, ఆగస్టు 9: తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో పాత్రికేయులు చేపట్టిన దీక్ష శుక్రవారం ఏడో రోజుకు చేరింది. దీక్షకు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మహేందర్, రాజమౌళి, శ్రీనివాస్, సాగర్, శ్రీనివాస్, టీడీపీ నాయకులు సామ నారాయణ రెడ్డి, అక్కినపల్లి కాశీనాథం, ఓరుగంటి భార్గవ్, రైతు సంఘం నాయకులు వేముల విక్రంరెడ్డి, మహేందర్, లక్ష్మీనారాయణ, కమలాకర్ రావు, కరుణాకర్, సతీశ్, వీహెచ్‌పీ, హిందూ వాహిని నాయకుడు వేముల సంతోశ్, ఎంఐఎం నాయకులు ఎండీ యూనిస్, నదీమ్ సంఘీభావం తెలిపారు. పాత్రికేయులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వీ నరేందర్ రెడ్డి, నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. దీక్షలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు చిటి శ్రీనివాసరావు, నాయకులు ప్రదీప్ కుమార్, కొత్తూరి మహేశ్ కుమార్, మధుసూదన్, బండ స్వామి, జనార్దన్, రాగుల గోపాలా చారి, ఎల్లాల రాజేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, సిరిసిల్ల వేణు, గోపాల్, కడార్ల రంజిత్, నీరటి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సంతాపం

జగిత్యాల, ఆగస్టు 9: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సీపీఎం జిల్లా సభ్యులు సంతాపం తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా ఇన్‌చార్జి లెల్లెల బాలకృష్ణ, నాయకుడు ఎంఏ దరీ, బీడీ కార్మికుల సంఘం జిల్లా నాయకుడు వెల్మలపల్లి వెంకటాచారి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గర్వందుల రమేశ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల సురేశ్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి రజియా సుల్తానా, గిరిజన సంఘం జిల్లా నాయకుడు నరేశ్ పాల్గొన్నారు.

పేదలకు అండగా సర్కారు

గొల్లపల్లి, ఆగస్టు 9: పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘ భవనంలో శుక్రవారం ఆయన ఐదుగురికి కల్యాణలక్ష్మి, 216 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ఈ విడుతలో సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు రాని వారు బాధపడొద్దని, అందరికీ వచ్చేలా చూస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నిషాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్గో లాజిస్టిక్ సేవలు ప్రారంభం

మేడిపల్లి, ఆగస్టు 9: మండల ప్రజలు కార్గో లాజిస్టిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ రీజియన్ కార్గో లార్జెస్ట్ ఏటీఎం రామారావు కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన కార్గో లాజిస్టిక్ సేవలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

సారంగాపూర్, ఆగస్టు 9: బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఉమ్మడి మండల కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసే జితేందర్ యాదవ్ శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేయించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నల్ల పోచమ్మ ఆలయానికి భూమి పూజ

రాయికల్, ఆగస్టు 9: ఆలూరు గ్రామంలో సోమిరెడ్డి సురేందర్ రెడ్డి-సుజాత దంపతుల ఆధ్వర్యంలో చేపడుతున్న నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. మాజీ సర్పంచులు భాస్కరరావు, రాం రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, సత్యం, రాజశేఖర్, మల్లారెడ్డి, సంజీవ్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రావణ మాస కుంకుమ పూజలు

కథలాపూర్, ఆగస్టు 9: కథలాపూర్ మండలం చింతకుంటలోని తారకేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ మాస తొలి శుక్రవారం పురస్కరించుకొని లక్ష్మీదేవికి కుంకుమ పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకుడు రాజు, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు

వెల్గటూర్, ఆగస్టు 9: మండలంలోని కిషన్‌రావుపేట ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానించారు. కాగా, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు 70 పళ్లాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సత్యవతి, నాయబ్ తహసీల్దార్ గంగాధర్, కార్యదర్శి కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నర్మల గంగయ్య, ఉపాధ్యాయులు మునీంద్ర, సీహెచ్ వనిత, ఎం శిరీష, జమున, రాజయ్య, సునీత, స్పందన, స్వప్న, నాయకులు తర్లల్ల తిరుపతి, ఎండ్ల తిరుపతి, గౌరు సతీశ్, తాళ్లపల్లి లక్ష్మణ్, మల్లేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బాధ్యతలపై అవగాహన కల్పించాలి

విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

జగిత్యాల టౌన్, ఆగస్టు 9: విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే బాధ్యతల పట్ల అవగాహన కల్పించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కృష్ణానగర్‌లోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో క్యాప్టెన్లు, వైస్ క్యాప్టెన్లుగా ఎన్నికైన విద్యార్థులతో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయించారు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి

కోరుట్ల, ఆగస్టు 9: పట్టణంలోని కార్గిల్ చౌక్ వద్ద నిర్మించే జంక్షన్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తిరుపతికి శుక్రవారం పద్మశాలీ సంఘం యువజన సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు జక్కుల ప్రవీణ్‌కుమార్, చింతకింది ప్రేమ్‌కుమార్, కంటం ఉదయ్‌కుమార్, రాడం మహేందర్, కంటం శ్రీనివాస్, తదితరులున్నారు.